జోరుగా ప్రచారం

■ ఇంటింటి ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

గురువారం బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ గెలుపు ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మోసపూరితమైన హామీలిచ్చి గద్దెనెక్కిన పార్టీలను ఓడించాలని ఓటర్లను కోరారు,

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే 2

సిద్దిపేట టౌన్ : సిద్దిపేట రిలయన్స్ మార్ట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు



కొండపాక(కుకునూరుపల్లి) : దుద్దెడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ,నేతలు

రాయపోల్ మండలం బేగంపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, నాయకులు

దుబ్బాక టౌన్ : దుబ్బాక 18వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బెజ్జంకి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు మద్దుతుగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



జగదేవ్‌పూర్ : చిన్నకిష్టాపూర్‌లో కారుగుర్తుకు ఓటేయాలని సూచిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నేతలు

గజ్వేల్ : బంగ్లావెంకటాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

సిద్దిపేటరూరల్ : రాఘవాపూర్ ఐకేపీ సెంటర్ వద్ద రైతులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అక్కన్నపేట: మల్‌చెర్వుతండాలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజ్ఞాపూర్ మూడో వార్డులో ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నేతలు

సిద్దిపేట టౌన్: బీఆర్ఎస్ నేతలతో కలిసి వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మర్కూక్ : ఇప్పలగూడెంలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్న కొడుకు డాక్టర్ సుప్రీల్‌రెడ్డి, కోడలు శాలినిరెడ్డి

వర్గల్ : చాంద్‌ఖాన్‌మక్తలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

మిరుదొడ్డి: అందెలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల : గుర్జుకుంటలో ప్రచారం చేస్తున్న కురుమ సంఘం నాయకులు

నేడు ఎమ్మెల్యే పర్యటన

చేర్యాల, మే 2 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం తెలిపారు. గురువారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం విజయం కోసం మండలంలోని వేచరేణి,కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, నాగపురి, పెద్దరాజుపేట, శెభాష్‌గూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటలకు ప్రచారం ప్రారంభం కానున్నదని, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. అనంతరం చేర్యాల పట్టణంలోని వాసవీ గార్డెన్స్‌లో మున్సిపాలిటీ పరిధిలోని కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించనున్నారని తెలిపారు.

ఆటల్లో విద్యార్థులకు ఉచిత శిక్షణ

హుస్నాబాద్‌టౌన్, మే 2: సెలవుల్లో ఏదోఒక ఆటలో నైపుణ్యం సాధించే విధంగా విద్యార్థులకు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. హుస్నాబాద్‌లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోచింగ్ ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 వరకు సాయంత్రం నాలు గున్నర నుంచి 6 గంటల వరకు ఉంటుంది. కోచ్‌లు మహేశ్, అరిఫ్ శిక్షణలో పాల్గొంటున్నారు.

వర్గల్ మండల బీసీల మద్దతు వెంకట్రామిరెడ్డికే..

బాలమురళీగౌడ్

వర్గల్,మే 2 : మండలంలోని బీసీ వర్గాలకు చెందిన నేతలు, ఓటర్లు మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డికే ముక్తకంఠంతో మద్దతు పలుకుతున్నారని వర్గల్ మండల బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడు అంబార్‌పేట బాలమురళీగౌడ్ తెలిపారు. వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన మిషన్‌భగీరథ పనులు, డబుల్‌బెడ్‌రూమ్‌ల నిర్మాణాలు ఇతర పలు అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తిచేయడంతో పాటు, బీసీల బలోపేతానికి ఎంతగానో కృషిచేశారని గుర్తు చేశారు. బీసీలంతా సమైక్యంగా నిలబడి వెంకట్రామిరెడ్డిని గెలుపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జిజ్ఞాస పోటీల్లో దుబ్బాక విద్యార్థుల ప్రతిభ

దుబ్బాక టౌన్, మే 2 : రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస పోటీల్లో దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గురువారం జరిగిన జిజ్ఞాస రాష్ట్ర స్థాయి బహుమతుల ప్రధానోత్సవంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాన్ని దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భవానీ తెలిపారు. విద్యార్థినీలను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నారాయణరావుపేట, మే 2 : నారాయణరావుపేట మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు బీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపీపీ ఉపాధ్యక్షుడు కోనయగారి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ గ్రామాన్ని మండలంగా చేసింది బీఆర్ఎస్ పార్టీ అని, తమ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ హయాంలోనే అని అన్నారు. నిన్ను నమ్మి ఓటు వేసే స్థితిలో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య, ఎంపీటీసీలు హరీశ్, స్వప్న ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, దేవరాజ్, కిషన్, భాస్కర్ పాల్గొన్నారు.

దేశంలో మనువాద సిద్ధాంతం అమలుకు బీజేపీ కుట్ర

హుస్నాబాద్, మే 2 : అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి దేశంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తున్నదని కాంగ్రెస్ గిరిజన మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వీరన్ననాయక్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలిగించేందుకు ఆర్ఎస్ఎస్‌తో కలిసి కుటిల యత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. లౌకిక భారతదేశాన్ని మతకల్లోలాలు సృష్టించి మతమపరమైన దేశంగా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదన్నారు. ఆదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు బిక్యానాయక్, రాంబాబునాయక్, తిరుపతినాయక్, రమేశ్‌నాయక్, మోహన్ నాయక్, రవి, జవహర్‌లాల్, కైలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాదిగ సామాజిక వర్గం మద్దతు

పుల్లూరులో మాదిగ కుల పెద్దలతో సమావేశమైన బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు

సిద్దిపేటరూరల్,మే 2 : పీవీఆర్ ట్రస్టు ద్వారా మాదిగ పేద విద్యార్థులకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి గురువారం పుల్లూరు గ్రామ మాదిగ సామాజిక వర్గ నాయకులు మద్దతు పలికారు. బీఆర్ఎస్ మాదిగ సమన్వయ కమిటీ నాయకులు మాదిగ సామాజిక వర్గం పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరగా, అందుకు పెద్దలు అంగీకరించారు. సమావేశంలో ఎంఎస్‌సీ టీం సభ్యులు దండు శంకర్, రోమాల వెంకట్రాజం, గ్యార శ్రీనివాస్, పుల్లూరు కనకరాజు, గ్రామ కార్యకర్తలు కర్రె కిష్టయ్య, మొలుగు కనక మల్లేశం, మొలుగు రాజు, పెర్మని రాజు, శంకర్, స్వామి, కుల పెద్దలు పాల్గొన్నారు.

మోదీ పాలనలో పెరిగిన పేదరికం, నిరుద్యోగం

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు చుక్క రాములు

చేర్యాలలో రోడ్ షో నిర్వహిస్తున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్

చేర్యాల, మే 2 : దేశంలో బీజేపీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వ పాలనలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి పెరిగిపోయిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు చుక్క రాములు ఆరోపించారు. సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ దేశంలో కలిసి ఉన్న ప్రజల మధ్య కుల,మతాల పేరుతో చిచ్చుపెట్టి అధికారం వెలగబెడుతున్నారని విమర్శించారు. చిన్న దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ కంటే భారత్ వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, నాయకులు ఎండీ అబ్బాస్, మోకు కనుకారెడ్డి, అందె బీరయ్య, కాముని గోపాల స్వామి, రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో, రాళ్లబండి నాగరాజు, ఆలేటి యాదగిరి, దాసరి ప్రశాంత్, తాడూరి రవీందర్ పాల్గొన్నారు.

ఓట్ల కోసమే దేవుళ్ల మీద ప్రమాణాలు

కొమురవెల్లి, మే 2 : ఓట్ల కోసమే దేవుళ్ల మీద సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణాలు చేస్తుండని భువనగిరి సీపీఎం పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని మర్రిముచ్చాల, ఐనాపూర్ గ్రామాల్లో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చుక్క రామయ్య, ఎండీ అబ్బాస్, సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

తల్లిదండ్రులే తొలి గురువులు..

సిద్దిపేట, మే 2 : తల్లిదండ్రులే తొలి గురువులని వారిని పూజించడం మన సంస్కృతి అని సామాజిక సమరస వేదిక రాష్ట్ర సారథి అప్పాల ప్రసాద్ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని చంద్రమౌళి గార్డెన్లో వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాశాత్య సంస్కృతి మోజులో నేటి యువత భారతీయ సంస్కృతిని మరిచిపోతుందని, మన సంప్రదాయాలను కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యోగ సొసైటీ చైర్మన్ డాక్టర్ అరవింద్, అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, గౌరవ అధ్యక్షుడు అంజయ్య, యోగా శిక్షకులు తోట సతీశ్, సంధ్య, బసవ రాజ్ కుమార్, కూరెళ్ల రవి, అనిల్, యాదగిరి, విజయలక్ష్మి, పల్లె సురేశ్, సాయి తేజ, మనీషా సింధూరి, పూజ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

హుస్నాబాద్, మే 2: హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లిలో గురువారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. కాలనీలోని అన్ని కులాల వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల జాతరలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుంచే పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ హాజరై బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలోని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, కౌన్సిలర్లు మ్యాదరవేని వేణుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఆరెపల్లిలోని శాలివాహన కుమ్మర కులస్తులతో పాటు యాదవ, ముదిరాజ్ తదితర కులస్తులు పాల్గొన్నారు.

ఆరెపల్లిలో బోనాలతో ఊరేగింపులో మహిళలు

నేడు హుస్నాబాద్‌కు ఎమ్మెల్యే హరీశ్‌రావు రాక

అక్కన్నపేట, మే 2: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాకు శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం సాయంత్రం మీటింగ్ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలునాయక్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, నాయకులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి

గజ్వేల్, మే 2: ఎన్నికల విధుల్లో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ రోజున పీవో, ఏపీవోలు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. గురువారం గజ్వేల్‌లోని బాలికల డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటింగ్ ప్రారంభం, ముగింపు తదితర అన్ని రకాల నివేదికలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అందజేయాలన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అబ్జర్వర్ వెంట గజ్వేల్ ఏఆర్‌వో బన్సీలాల్ ఉన్నారు.

ఈవీఎం బాక్సులను పరిశీలిస్తున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి

రాజ్యాంగ వ్యతిరేకులను ఓడిద్దాం..

సిద్దిపేట టౌన్, మే 2 : 'రాజ్యాంగ వ్యతిరేకులను ఓడిద్దాం'.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని దళిత సంఘాల ఐక్య కార్యచరణ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గురువారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని రక్షించే పార్టీలనే గెలిపించుకోవాలన్నారు.బీజేపీ 400 వందల సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదే పదే ప్రకటిస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని ఓడించాలని కోరారు. సత్తయ్య, రాయుడు, జగన్, ప్రసాద్,నగేశ్, రాజేందర్, రవి, శ్రీనివాస్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్య పాటను ఆవిష్కరించిన కలెక్టర్

సిద్దిపేట అర్బన్, మే 2 : లోక్‌సభ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యకలాపాల్లో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన రాయరావు విశ్వేశ్వర రావు రచించి పాడిన 'ఓటు వేయ్' అనే పాటను గురువారం కలెక్టర్, ఎన్నికల అధికారి మను చౌదరి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. సాధారణ ఓటర్లకు అవగాహన కోసం స్వీప్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ పక్కన గల ఈవీఎం గోడౌన్‌లో జరుగుతున్న ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పనులను కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు.

ఓటు వేయ్ అనే పాటను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మను చౌదరి

ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మిరుదొడ్డి, మే 2 : ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు పోలింగ్ బూతుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని అందె పోలింగ్ బూతులను సందర్శించి, అనంతరం హోమ్ పోలింగ్ సరళిని పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్ ఉన్నారు.

దుబ్బాకలో హోమ్ పోలింగ్

దుబ్బాక, మే 2 : దుబ్బాక నియోజకవర్గంలో గరువారం హోమ్ పోలింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హోమ్ పోలింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్, దుబ్బాక ఆర్వో గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఆమెవెంట ఏఆర్‌వో వెంకట్‌రెడ్డి, దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్, అధికారులు ఉన్నారు.

అందెలో హోం పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

వైభవంగా కల్యాణం

గజ్వేల్ పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయంలో గురువారం రాత్రి కల్యాణోత్సవం వైభవంగా వేదపండితులు నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు పట్టణ వాసులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

-గజ్వేల్, మే 2